# ఒక బహుముఖం

కాశీభట్ల వేణుగోపాల్



# ఒక బహుముఖం

కాశీభట్ల వేణుగోపాల్

**OKA BAHUMUKHAM** *(Anthology of Poems)*
by KASIBHATLA VENUGOPAL

First Edition : October 2002
Second Edition : May 2013

© Author

*Inside Illustrations :*
**CHANDRA**

*Published by :*
**AKSHARAM PRACHURANALU**
87/1345-10, Nandyal Checkpost
Kurnool - 2
Cell : 95500 79473

*For Online Purchases & e Book*

Kinige *www.kinige.com*

*Printed at*
**Sri Sri Printers**
VIJAYAWADA - 520 002
Cell : 9490 634849

**Rs : 80**

మా బొడ్డోడు

రాజుగాడికి

ప్రేమతో

మామ

**హలో!**

నేనూ, నా లోపలి నేనులు ఛిన్నాభిన్నమైన క్షణాల్లో నాలో నా నేనుల్లో మొలిచిన ఆలోచన్లివి. దీన్ని కవిత్వం అనే ధైర్యం లేక, యిష్టంలేక Musings అన్నాను. వైయక్తికాలోచన్లని పబ్లిక్ చేయొచ్చా అన్న మీమాంస చాల్రోజులుండింది. వయస్సు పైబడ్డ తర్వాత లోపలేమిటీ బయటేమిటీ లోపలా బయటా నేనేకదా... అని అనుకుని ఇదన్నమాట. జ్ఞానం మనిషిని కలుషితం చేసిన మరుక్షణం వాడు చితికిన పాదరస బిందువు...ఎన్నిసార్లు ఒక్కటిగా చేసినా వాణ్ణి వాడు జారువిడ్చుకుంటూ శతసహస్రాలుగా చిట్లిపోతూంటాడు... ఆ శకలాల వికటపాలోచన్లే ఇవి. ఓ అంతర్దుఃఖం... ఆనందావేదనా... నిస్సహాయత... ప్రేమా, క్రోధం, పొగరూ అన్ని ముఖాల నేనూ – ఈ చిన్ని పుస్తకం. నాకు నేను Censor విధించుకోలేదు. అందుకనే నగ్నంగా అసహ్యంగా ఉద్విగ్నంగా అక్కడక్కడా దర్శనమిస్తాను. ఇవి పదచిత్రాలో, చిత్రపదాలో తెలియదు. చంద్ర గీతకు నా రాతలో నా రాతకు చంద్ర గీతలో...!? దీనికి జీవం పోసిన రమణ మరణించి పునర్జన్మించి... పునరపి పునరపి అంటుంటాడు. వాళ్ళిద్దరికీ, రచన శాయిగారికీ థాంక్స్ చెబుతూ...

ఓ చిన్న మాట...

నాలుగక్షరాల వెల్లులి రేకల్తో ... ఇంకో రెండుక్షరాల ఉల్లిపాయల్తో ... ఉత్ప్రేక్షల ఉప్పుకారాలు నల్చుకుని కవిత్వాన్ని కలుపుకు తిందామని ఆకలి...వైశ్వానర ఉద్వేగం హోరున కాలిపోతుంది. చద్ది మంట చెలరేగదా... ఏదో నలుపుకుని కలుపుకున్నా... ఇంద మీకో పిడచ యెందుకనో కాదు యెలా వుందో కక్కమని... కక్కమనో కారమనో భారమనో హోరుమనో ఉస్సూరుమనో... ఎలాగోలా ప్లీజ్ ఎలాగున్నా సరే ఎలాగోలా ఇలాగేనని... నమలండి...

చద్దన్నప్పిడ్చ కరడుకట్టింది
అమ్మల్లే కాకున్నా నమ్మిన సాహితీ సహచరుడిగా
ప్రవాసంలోంచి ఆయాసంతో ప్రయాసతో...



# ఒక బహుముఖం

కొన్ని కోట్ల సమాధానాలు పేనిన ప్రశ్నారజ్జువుకు వేల్లాడ్తో ఆత్మ గిలగిల్లాడ్తోంటే

నా భుజమ్మీదకి జారి బద్దలైన ఆకాశాన్ని ఆశాశూన్యంగా విదిల్చి నే...

రెండు ఆరిపోయిన సాంధ్యచిత్రాల్ని కళ్ల నిండా మోస్తూ వాడు...

శూన్యం కొరకు ఉల్లిపొరలు వలిచే బుద్ధి సీతాకోకచిలుక్కి వచ్చి...వచ్చిన రెక్కలు రాలిపురుగై...

పట్టు దొరకని కందరాల పట్టుకోసం యాతనలో...

పుట్టుకకి పురాతన చైతన్యం... చేతల్లేని చేతుల్తో, కదలికల్లేని కాళ్ళతో ఓ

వాయురాపస్తేజోమూర్తిని కలివిడిగా కావలించుకునేందుకు... వాడూ నేనూ...నేనూ వాడూ...

వాడి పంటిసందుల్లో చిక్కుపడ్డ పొద్దుటి రెక్కలుపోయిన పౌల్ట్రీ ముక్కా

గ్లాసు బోర్లించిన సీసా చుక్క... వర్జీనియా పొగలు అమెరికా ఒంటె మార్కు అలలు...

పద్యం తాగి వాడు, ముఖచిత్రాల విప్పదీసుకునారేసుకున్న

పుస్తకాల చీకటిసందుల్లో అమూర్తమైన రూపాల అర్థాలు వెదుక్కుంటున్నాడు

అక్షరం అక్షరం సందులో అర్థం కాని శూన్యార్థం నాకు...

పద్యం కిక్కులో పదాలని రమించే ప్రయత్నం...

పుస్తకాల చీకటి సందుల్లోనే వాడు...

ఆకాశం నా భుజమ్మీద బద్దలైతే ఆశాశూన్యంగా విదిల్చి నే... నే...

క్యానబిస్ కలల్ని ఊపిరి ఉలిపిరికాయితమ్మీద ట్రేస్ ఎత్తి

ఎర్రటి గులాబీ గుండెల మీద అచ్చు వత్తి నకళ్లు తీస్తూ వాడు...

ఒక్క మోతాదు జీవితం కూడా తాగనివాడు

వితస్తితో విశ్వం కొలతలీస్తాడు...

అప్పుడు చప్పట్లుకొట్టి వాడి ఉలిపిరి కాయితం కల వెనక నించీ ఇంకో నకిలీ ముఖం మీద



సూపరింపోజై నేను... నీ వాస్తవ స్వప్నాలరాస్త్రాలో నడుస్తారా అంటే...

నీ భుజమ్మీది ఆకాశపు తునకలు నా దారుల్లో జారుస్తావంటాడు వాడు...

జానతో జగాన్ని కొలుస్తాడు మళ్లీ తలకిందులై

భ్రమాతరంగాల్లో కొట్టుకొస్తున్న ముఖాల్లోకి తన భాషను ఊది, ఆ మహాప్రవాహ భ్రమ విభ్రమే తానుగా  చిట్లిపోయిందంటాడు...

కానీ ఒడ్డున్నే గడ్డకట్టిన శిలాజముఖం వాడు మరొకడు...

ప్రవాహంలో అలుక్కుపోయిన ప్రతీ ముఖం తనదేనంటూ యింకో ముఖశూన్యుడు...

భుజమ్మీంచి జారి బద్ధలైన ఆకాశాన్ని ఆశాశూన్యంగా

విదిల్చి... నే

నే... నే.



# ఆ చీకటి వీధి

మహాకావ్యం మధ్యలోంచీ పారిపోయొచ్చిన
పాత్రోటిచ్చుట మాత్రము చేయరాదు
బహిరంగ రంగప్రవేశావేశ వేషాలు దొరకవు
టోకెన్లే...
టికట్ల యిక్కట్లిచ్చోట
షరా మామూలే స్త్రీలకు ప్రత్యేక స్థలం కలదూ...
లసత్ వృత్త గంభీరనాభీ లోతుల్లో క్రిందెక్కడో
ఓ రావి ఆకు చినిగి... ఛిద్రమై
మొదటి కిరణం మోసుకొచ్చిన వెచ్చదనం
రాత్రి కోసం ఘనీభవించడానికిక్కడ దుఃఖిస్తోంది...
ఆనందావేదన యెంత వేదనాభరితం!
పారిపోయొచ్చిన పాత్ర పారిపోయి కావ్యం మధ్యలోనే
తలదాచుకుంటోంది మళ్లీ...
నా వెనక నన్ను నేను దాచుకున్న నానుంచే కాపు కోసం...
యెంతాలస్యం...యెంత వేగిరం...
దుఃఖిస్తో ఘనీభవించి రాత్రినించీ వెచ్చదనం,
తనని మోసుకొచ్చిన కిరణాన్నెక్కి వలసెళ్లిపోయింది.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1817**

* * *

Read other books by Kasibhatla Venugopal @

**http://kinige.com/kbrowse.php?via=author&name=Kasibhatla+Venugopal&id=369**